# ప్రైవేట్ మిస్టేక్

చాగంటి శరత్ బాబు

కాఫీ గ్లాస్ తీసుకుని లోపలికి వెళ్తున్న శారదని కోపంగా చూశాను. పట్టించుకోకుండా వెళ్ళిపోయింది.

పళ్ళు నూరుకున్నాను కసిగా.

ఇలాంటి పోట్లాట ఇది లక్షోదో, కోటోదో ప్రతిసారీ పెద్ద యుద్ధం అవుతుంది. కాసేపు సత్యాగ్రహం సాగించి ఆతర్వాత ఏడుపు బాణం వేసి నన్ను ఓడించి విజయగర్వంతో నవ్వుతుంది మా ఆవిడ.

"ఈసారి ఏమైనా సరే లొంగకూడదు ఏడ్చి మొత్తుకున్నాసరే" బలమైన నిర్ణయం తీసేసుకున్నాను

"స్నానానికి లేస్తారా?"

"లేవను. అక్కర్లేదు" అనేసి పుస్తకం చెడామడా చదివెయ్యటం ప్రారంభించాను.

"టిఫిన్ పెట్టెయ్యనా-భోజనం చేసి వెళ్తానంటారా?"

మాట్లాడకుండా ప్రక్కనున్న రేడియో వాల్యూం పెంచాను

"ఇదెక్కడి కోపం మహానుభావా-కోపమైతే తిట్టండి. అంతేకానీ ఇలా స్నానం, పానం మానుకుంటారా?" చిరునవ్వుతో అడిగింది.

"ఎంత నిర్లక్ష్యం!"

"నన్ను విసిగించకు-వెళ్ళి నీ పని చూసుకో"

"నాకేం పనిలేదు. తమ సేవే నా ప్రస్తుత కార్యక్రమం. త్వరగా స్నానానికి లేవండి" అంది శారద పైట బిగించి నవ్వుతూ.

"లేవను-అంతేకాదు. నీ చేతులతో ఏమిచ్చినా పుచ్చుకోను" అన్నాను కర్కశంగా.

ఈ మాట శారదకి తగిలింది. అప్పటిదాకా మొహంలో వున్న నవ్వు స్విచ్ ఆఫ్ చేసినట్లు మాయమైంది.

"ఏం-అంత కానిపనేం చేశాను" అంది చిన్నబుచ్చుకుని.

"నేనంటే నీకు లెక్కలేదు. నన్ను నిర్లక్ష్యం చేసే మనిషితో నాకేం పని?"

"నిర్లక్ష్యమా. ఇలా చూడండి" అంటూ నా మొహం తనవైపు తిప్పుకోబోయింది విసురుగా తోసేసి "అనవసరంగా మొగుడంటే ప్రేమ వున్నట్లు నటించకు-వెళ్ళిక్కడ్నించి" అని అరిచాను.

ఇంచుమించు పరుగులాంటి నడకతో

శారద పక్కగదిలోకి వెళ్ళిపోయింది.

వెళ్ళమనగానే వెళ్ళిపోవటంతో మరింత కోపం వచ్చింది. ఇంక శారద బతిమాలే ప్రయత్నం చెయ్యదనిపించ గానే-అప్పటిదాకా వున్న కోపం, టింకం ఫిల్టర్‌లోంచి నీళ్లుజారినట్టు జారిపోయింది. ఇంకోసారి బతిమాలితే వూరుకుందాం-క్షమించేద్దాం" అనుకున్నాను

పదినిముషాలు వెయిట్ చేసినా శారద రాలేదు. మళ్ళీ కోపం ధర్మామీటర్‌లో పాదరసంలా జివ్వున పైకెగిరింది. చేతిలో వున్న పుస్తకం టేబిల్‌మీదకి విసిరి బట్టలు వేసేసుకుని వీధిలో పడ్డాను.

విచారంగా చికాకుగా-కోపంగా ఏమిటోగా వుంది.

పెళ్ళికి ముందే చెప్పాను నాకేది ఇష్టమో ఏది కాదో. అప్పుడు అన్ని టికీ 'అలాగే' అని తలూపింది.

ఆ ప్రామిస్ ఇప్పుడేమైంది?

ప్రేమిస్తున్నప్పుడైతే ఆడవాళ్లు ఏం చెప్పినా వింటారు. పెళ్ళయ్యాక శని దేవతల్లా తయారై ఇష్టం లేని పనులే చేసి కుళ్ళబెట్టేస్తారు.

ఏమిటో-సిల్లీగా ముగిసి పోవాల్సిన దెబ్బలాట ఎంత పెద్దదైంది? వెధవ పెళ్ళి చేసుకున్నాను నిన్న పొద్దున్న మాబలే కోపంగా చెప్పేశాను—అనిపించి నన్ను నేనే అభినందించుకున్నాను

"ఎందుకు చేశావ్?" అన్నాను బరువుగా ఊపిరి వదులుతూ. నామాటల్లో జోక్ ఎక్కడుందో—దానికి నవ్వెందు కొచ్చిందో తెలీదు "అబ్బాయి గారికి ఇవాళ నచ్చుతుంది. తింటే వదలరు !

"నేను ఒద్దన్నాను. ఒకసారికాదు లక్ష సార్లు ఒద్దన్నాను. నీకు నేను మొగుడిలా కనిపిస్తున్నానా-నీయింటి కుక్కలా కని పిస్తున్నానా?". అన్నాను గొంతు పుల్‌గా పెంచి.

"ఛీ-మీ మొగాళ్లు ఎంత అసహ్యంగానైనా మాట్లాడగలరు ఏమ్మాటలవి?" అంది.

"అంతే-ఉప్మా నేను తిననని, చెయ్యద్దని లక్షసార్లు చెప్పాను "

"అలా రూల్స్ పెట్టుకుంటే ఎలా-అన్నీతినాలి. నాకు ఉప్మా చెయ్యటం బాగా వచ్చని అంతా మెచ్చుకుంటారు ఒక్కసారి రుచి చూడండి, బావుండకపోతే జన్మలో దాని పేరెత్తను." ప్రాధేయపడుతున్నట్టే అడిగినా నాకు మరింత చిర్రెత్తింది.

"నేనుతినను. ఇప్పుడేకాదు, తిండి లేక అడుక్కు తింటున్నా ఉప్మామాత్రం తినను "

"ప్లీజ్ ఈఒక్కసారికి. నాకు బాగా చాతనైంది మీకు పెట్టాలని నాకోరిక"

"నీకు బాగా వచ్చింది ఉప్మాచేయడం కాదు. మొగాడి మాటల్ని నిర్లక్ష్యం చెయ్యటం. నీకళ్ళకి నేనంత హీనంగా కని పిస్తున్నాను కాబోలు" ముక్కుపుటాలు ఎగరేస్తూ తీవ్రస్థాయిలో అన్నాను.

ఈసారి శారద మాట్లాటలేదు. దెబ్బ తిన్నట్లు చూసింది కళ్లల్లో నీళ్లునిండాయి. అది చూడడం ఇష్టంలేక మరో పక్కకి తిప్పుకున్నాను తల.

"చూడండి ఇది చాలా చిన్న విషయం. దీనికి అంత పెద్దమాటలెందుకు-గోటితో పోయేదానికి.. "



"ఉప్మా గోరేమీకాదు గొడ్డలే నాకు
అయినా నువ్వేమో శాంతమూర్తివీ-

నేనేమో గొడవపెంచేవాణ్ణీను అంతేగా"
"అదెం విపంకాదు ఒకసారి తింటే

కొంపలంటుకుపోవు పోసీ పెళ్ళాం వెర్రిది అడుగుతోంది కదా అనైనా తింటారు హుఁ నాకంత అదృష్టం కూడానా" అంటూ లోపలికి వెళ్ళి పోయింది

చేతిలో సిగరెట్ వేళ్ళని చురుక్కుమనేలా గిల్లడంతో వర్తమానంలో పడి సిగరెట్ పారేశాను

చిన్న విషయం ఉప్మా ఎంత రాద్ధాంతం జరిగింది దీనికోసం ఇద్దరూ రాత్రి తిండి మానెయ్యటం

అయినా ఇది కనిపించేటంత చిన్న విషయం కాదు ఉప్మాగొడవ అసలే కాదు నా పెళ్ళాం నన్ను గౌరవిస్తోందా? లేదా? అన్నదే సమస్య ఉప్మా చేసిందని కాదు-నన్ను నిర్లక్ష్యం చేసిందని టిఫిను సంగతి కాదు నామీద దానికున్న ఇష్టం సంగతి అదీ ఇప్పుడు తేలాలి

మొగుణ్ని నిర్లక్ష్యంచేస్తే, మొగుడితో పోట్లాడితే ఆడదానికెంత నష్టమో దానికి తెలియజెప్పాలి ఎలా? భర్త ప్రేమను పోగొట్టుకున్న స్త్రీ ఛ వేరే అర్థం వస్తుంది కాబోలు భర్తను గౌరవించని స్త్రీ

ఛటుక్కున మెరుపులాంటి ఐడియా తట్టేసింది ఆఫీస్‌లో అడుగు పెడ్తూనే దాన్ని ఆచరణలో పెట్టేశాను

పోస్టాఫీస్‌లో వుత్తరం స్వయంగా పోస్ట్‌చేసి తృప్తిగా నిట్టూర్పు వదిలాను అప్రయత్నంగా చెయ్యి కాలర్‌ని సర్దేసింది మొగాడిలా నడవసాగేను

ఆ వుత్తరం చదివాక శారద ఏం చేస్తుంది భయంతో మొత్తం మీద బలే ఐడియా తట్టింది భలే రాసేశాను

"మీ శ్రీవారు తన లేడీ టైపిస్ట్‌తో జరుపుతున్న రాసక్రీడలు సినిమాగా తీస్తే గొప్ప బ్లూ ఫిల్మ్ తయారవుతుంది వారామెతో మాట్లాడే మాటల్ని ఏ సెక్సు పత్రికైనా వేలిచ్చికొనుక్కుంటుంది ఒళ్ళంతా కనిపించేలా అలంకరించుకుని వగలు పోతూ టైపిస్టు చేసే విన్యాసాలు, ఆమె కళ్ళలో తమకం

త్వరలో టైపిస్టుకు పుట్టబోయే (మీవారి) బిడ్డ ఆడపిల్ల అనీ, కాదు మొగపిల్లాడనీ వారిద్దరూ పందెం వేసుకున్నారు ఆయన ఓడిపోతే మీ రాళ్ళనెక్లెస్

ఇట్లు మీ శ్రేయోభిలాషి
'ఆకాశరామన్న'

ఏడుస్తుంది కాబోలు

మామూలుగా రాశానా? మీ మొగుడి సంగతి కేం నగలే కదా మీకుముఖ్యం అని అర్థం వచ్చేలా దెబ్బ కొట్టాను

"మీపాద దాసిని నన్ను పనిమనిషి గానైనా వుండనివ్వండి నన్నన్యాయం చెయ్యకండి" అని

సడన్‌గా మనస్సులో చిన్న జర్క్ ఫీలయ్యాను ఒకవేళ ఉత్తరం చదవగానే అది మూర్ఛపోతే ఏ జ్వరమో వస్తే అసలే సెన్సిటివ్ మనిషి—ఏ అఘాయిత్యమైనా చేస్తే -వెధవది ఆడాళ్లు ఎంతకైనా సమర్థులు

వెధవ గొడవ-రాంగ్ స్టెప్ వేశాను కాబోలు కీడెంచి మేలెంచమన్నారు కూడాను.

వెన్నులోంచి చలిపుట్టింది

శారద ఏమైనా అయితే బతకగలనా? పాపం ఆ వుప్మా తిని నేను మెచ్చుకోవాలన్న కోరికే తప్ప నిర్లక్ష్యమా అది?

వెఱ్ఱిమొద్దు

"అయినా వద్దన్నాక ఎందుకు చెయ్యాలి?" మనస్సు పరిపరి విధాల పోవటం ప్రారంభించింది.

ఒకవేళ శారద ఏ అఘాయిత్యం చెయ్యకపోయినా ఈ జన్మలో నన్ను క్షమించదు అనవసరంగా నన్ను చేసుకున్నానని ఏడుస్తుంది-అప్పుడింకా నిర్లక్ష్యం చెయ్యదూ?

ఎందుకు చెయ్యదూ?

ఇంట్లో అడుగు పెడ తూనే శారదని పిలిచాను. పలకలేదు మళ్ళీ పిలిచాను అయినా జవాబు రాలేదు.

"ఇప్పటిదాకా అనవసరంగా జాలి పడ్డాను" ఇంకొంచెం లోతుగా కోప్పడబోతుంటే శారద వచ్చింది-చేతిలో మంచినీళ్ళ గ్లాసుతో

"పిలిస్తే పలకవేం"-వంచిన తలఎత్తి నా కళ్ళలోకి అదోలా చూసి మౌనంగా నిలబడింది.

సారీ చెప్పాలనుకున్న నాకు చిర్రెత్తు కొచ్చింది. లోపల ఏమూలో భయం వుండబట్టి కంట్రోలయిందది చాలా వరకూ.

"స్నానం -వేడినీళ్లు" అనేసి గంభీరమైన నడకతో వెనకాల చేతులు పెట్టుకుని లోపలకి వెళ్ళాను

రేపు వుత్తరం అందగానే ఏమేం జరగచ్చో ఏం భరించాల్సివస్తుందో నన్న భయం తగ్గలేదు ఏదైనా శారదని ఉత్తరం వచ్చేలోగా మంచి చేసుకోవాలని ఓపక్క ఆతృతగా వుంది మాటలు కూడా లేని టైమ్‌లో ఆ వుత్తరం వస్తే చాలా అనర్థాలు జరగొచ్చనిపిస్తోంది

ఎలా మాటాడాలి. వెళ్ళి బతిమాలితే ఇంకా లోకువై పోనూ? పోనీ ఉప్మా చెయ్యమంటే?

అప్పుడు లోకువకాదు లోకువన్నర, మూడూ ఇంటూ లోకువ ఇన్‌ఫినిటీ ఇంటూ లోకువ ఇంత బతుకూ బతికి కట్టుకున్న పెళ్లానికి లొంగి పోవటమా—

ఆ అలుసు తీసుకుని అది అన్నం, కాఫీ, నీళ్ళు అన్నిటి బదులూ ఉప్మాయే పెట్టెయ్యదూ—

ఆవేళంతా శారదని దగ్గరకి తీసుకోవాలని, ముద్దు పెట్టుకుని కబుర్లుచెప్తూ గడపాలనీ చెడామడా తిట్టాలని ఉప్మా తిని చచ్చిపోయిన వాళ్ళ కథలు కల్పించి చెప్పాలనీ, భర్తని కాదన్న మహిళ ఎలాంటిదో వివరించి శారదని కోప్పడ వద్దనీ, నాకు కోపం లేదనీ—ఇలా పరస్పర విరుద్ధాలైన ఫీలింగ్స్‌తో గడిచింది

తెల్లవారిం తర్వాత భయం అయితే తగ్గింది కానీ దిగులు, బెంగ మాత్రం తగ్గలేదు

మొదట ఇంట్లోఉంటే ఇలాగే వుంటుందని బైటికి వెళ్ళినవాడినే మళ్ళీ నేలేకుండా ఏ అనర్థం జరుగుతుందోనని వెనక్కి వచ్చేశాను.

మళ్ళీ ఇంకో బ్రిలియంట్ ఐడియా వచ్చేసింది వీధి గదిలో కూర్చుని పోస్ట్ మేన్ రాగానే ఉత్తరం లాక్కుని దాచేస్తే సరి—పెళ్ళాన్ని మార్చుకోవటం సంగతి తర్వాతైనా చూసుకోవచ్చు-ముందీ వుత్తరం గొడవ వదుల్తుంది—నన్ను నేనే అభినందించుకుని, నాపట్ల నేనే విన్రమూడినై పోయి వీధి గదిలో కూర్చున్నాన—

పె్రిమొద్దు

"అయినా వద్దన్నాక ఎందుకు చెయ్యాలి?" మనస్సు వరివరి విధాల పోవటం ప్రారంభించింది

ఒకవేళ శారద ఏ అఘాయిత్యం చెయ్యక పోయినా ఈ జన్మలో నన్ను ప్రేమించదు అనవసరంగా నన్ను చేసుకున్నానని ఏడుస్తుంది-అప్పుడింకా నిర్లక్ష్యం చెయ్యదూ?

ఎందుకు చెయ్యదూ?

ఇంట్లో అడుగు పెడతూనే శారదని పిలిచాను. పలకలేదు మళ్ళీ పిలిచాను అయినా జవాబు రాలేదు.

"ఇప్పటిదాకా అనవసరంగా జాలి పడ్డాను " ఇంకొంచెం లోతుగా కోప్పడబోతుంటే శారద వచ్చింది-చేతిలో మంచినీళ్ళ గ్లాసుతో

"పిలిస్తే పలకవేం"-వంచిన తలఎత్తి నా కళ్ళలోకి అదోలా చూసి మౌనంగా నిలబడింది.

సారీ చెప్పాలనుకున్న నాకు చిర్రెత్తు కొచ్చింది. లోపల ఏమూలో భయం వుండబట్టి కంట్రోలయిందది చాలా వరకూ.

"స్నానం -వేడినీళ్లు" అనేసి గంభీరమైన నడకతో వెనకాల చేతులు పెట్టుకుని లోపలకి వెళ్ళాను

రేపు వుత్తరం అందగానే ఏమేం జరగచ్చో ఏం భరించాల్సివస్తుందో నన్న భయం తగ్గలేదు ..గైనా శారదని ఉత్తరం వచ్చేలో.. మంచి చేసుకోవాలని ..పస్తు.. ఆతృతగా వుంది మాటలు కూడా లేని టైమ్‌లో ఆ వుత్తరం వస్తే చాలా అనర్థాలు జరగొచ్చనిపిస్తోంది

ఎలా మాటాడాలి. వెళ్ళి బతిమాలితే ఇంకా లోకువై పోనూ? పోనీ ఉప్మా చెయ్యమంటే?

అప్పుడు లోకువకాదు లోకువన్నర, మూడూ ఇంటూ లోకువ ఇన్‌ఫినిటీ ఇంటూ లోకువ ఇంత బతుకూ బతికి కట్టుకున్న పెళ్లానికి లొంగి పోవటమా—

ఆ అలుసు తీసుకుని అది అన్నం, కాఫీ, నీళ్ళు అన్నిటి బదులూ ఉప్మాయే పెట్టెయ్యదూ—

ఆవేళంతా శారదని దగ్గరకి తీసుకోవాలని, ముద్దు పెట్టుకుని కబుర్లుచెప్తూ గడపాలనీ చెడామడా తిట్టాలని ఉప్మా తిని చచ్చిపోయిన వాళ్ళ కథలు కల్పించి చెప్పాలనీ, భర్తని కాదన్న మహిళ ఎలాంటిదో వివరించి శారదని కోప్పడవద్దనీ, నాకు కోపం లేదనీ—ఇలా పరస్పర విరుద్ధాలైన ఫీలింగ్స్‌తో గడిచింది

తెల్లవారిం తర్వాత భయం అయితే తగ్గింది కానీ దిగులు, బెంగ మాత్రం తగ్గలేదు

మొదట ఇంట్లోఉంటే ఇలాగే వుంటుందని బైటికి వెళ్ళినవాడినే మళ్ళీ నేలేకుండా ఏ అనర్థం జరుగుతుందోనని వెనక్కి వచ్చేశాను.

మళ్ళీ ఇంకో బ్రిలియంట్ ఐడియా వచ్చేసింది వీధి గదిలో కూర్చుని పోస్ట్‌మేన్ రాగానే ఉత్తరం లాక్కుని దాచేస్తే సరి—పెళ్ళాన్ని మార్చుకోవటం సంగతి తర్వాతైనా చూసుకోవచ్చు-ముందీ వుత్తరం గొడవ వదుల్తుంది—నన్ను నేనే అభినందించుకుని, నావల్ల నేనే వినమ్రుడినై పోయి వీధి గదిలో కూర్చున్నాన—




చెవులూ, కళ్ళూ రిక్కరించి

శారదవచ్చి పక్కన నిలబడింది—దగ్గింది-—తలెత్తి చూశాను

నన్ను క్షమించండి అనో, ఇంకా కోపం పోలేదా అనో అంటుందని గ్రహిం చింది మనస్సు

అలా అడగ్గానే క్షమించడానికి సిద్ధపడ్డాను ఆ తర్వాత హుషారుగా ఈల వెయ్యాలనేకాక ఏపాట యీల వేస్తే బావుంటుందో కూడా నిర్ణయించాను రెండుమూడు కొటేషన్లూ, కొన్ని స్టేట్ మెంట్లూ కూడా సిద్ధం చేసుకుని "ఊఁ" అన్నాను

"శాస్త్రిగారమ్మాయి పెద్దమనిషైందిట గంటలో వస్తాను" అనేసి వెళ్ళిపోయింది

డిజప్పాయింట్ అయినందుకు ఓ పక్క బాధగా, కోపంగా వున్నా-పోస్ట్ మేన్ వచ్చేటైముకి శారద ఇంట్లోంచి వెళ్ళటంకూడా మంచిదేనని ఆనంద పడ్డాను

టైము గడుస్తూంది పోస్ట్ మేన్ రాలేదు నాకు ఉత్సాహం క్రమంగా చల్లారి శారదా, పోస్టుమేనూ జాయిం టుగా వస్తారేమోనని భయం పట్టుకుంది

అదృష్టం బావుంది-అలా జరగలేదు

శారద వచ్చేసింది పోస్టుమేన్ రాకుండానే

వచ్చింది వస్తూనే వీధి తలుపులు మూసేసింది నాకు చెమటలు పట్టేశాయి గుండె చెమటతో పోటీపడి ఎడాపెడా కొట్టుకుంటోంది

శారద నెమ్మదిగా వెనక్కి తిరిగి పరుగుతో వచ్చి నా కాళ్ళదగ్గం

కూచుంది-తల ఒడిలో పెట్టేసింది
"మీరు చాలా ఫిలయ్యారు కదూ? ఇంకెప్పుడూ మిమ్మల్ని ఇలా విసిగించను" అంది
"ఏమిటి? ఇంత హఠాత్తుగా పశ్చాత్తాపం?"
"పోస్టుమేన్ ఉత్తరం ఇచ్చాడు. అది చదవగానే అర్థమైంది నామీద మీకెంత కోపం వచ్చిందో"
"కానీ ఆ లెటర్ దటీజ్ "
శారద నవ్వేసింది-"మీకింకా చిన్నతనం పోలేదు " అంది లేస్తూ.
"కానీ చిన్నతనం-ఆ వుత్తరమూ ఒకటి "
ఇంగ్లీషు పిక్చరు మొదటిసారి చూస్తున్నట్లున్న నా పరిస్థితిని స్పష్టంగా వివరించాను. శారద మళ్ళీ నవ్వేసి, నా బుగ్గగిల్లేసి ముద్దెట్టుకుంది
"ఆ వుత్తరం నమ్మేశావ ?"
"ఎందుకు నమ్మను. అది రాసింది తమరే ననికూడా నమ్మేశాను"
"నేనా? నాకేం తెలుసు?"
"ఆమాత్రం బుర్ర లేదనుకున్నారా నాకు" అంటూ లోపలికి వెళ్లిపోబోయింది.
"పైగా నన్నెన్నొకటా శారదా ఎలా తెలిసింది ఆ వుత్తరం నేనే రాశానని" అన్నాను.
"చెప్పను చచ్చినా చెప్పను చెప్పను గాక చెప్పను" పాటకూడా పాడెయ్యసాగింది.
"మా బంగారుతల్లికదూ-చెప్పెయ్యి" ఉత్తరం పైపు చేశాన-కింద ఆకాశరామన్న అని ఎడంచేత్తో రాశాను కొంపతీసి నీకు వేలిముద్రల ఎక్స్పర్ట్ లెవరైనా తెలుసా?"
"ఇంకా నయం జేమ్స్‌బాండ్ మీ అన్నయ్య అన్నారు కాదు అసలు మీకు ఆకాశరామన్న ఉత్తరాలు ఎలా రాయాలో తెలీదు"
'ఎలా రాయాలి?'
"అది నాకూ తెలీదు కానీ—ఎలా రాయకూడదో తెలుసు చెపితే ఏమిటి లాభం"
"ముందు చెప్పు"
"చెప్పను బేరం కుదిరాకే-" అంది మొండినవ్వుతో—(నవ్వుకాదు—మనిషి మొండి)
"ముందు చెప్పు—నీకు నచ్చే బహుమానమే ఇస్తా"
"అయితేనరే—ఆకాశరామన్న ఉత్తరాలు లెటర్‌హెడ్ మీద రాయకూడదు" అనేసి తుర్రుమంది వంటింట్లోకి
నా వెర్రితనం, నా పొరపాటు చేసిన మహత్కార్యానికి హాయిగా నోరంతా విప్పేసి నవ్వుకోసాగేను నవ్వు మరీ పెరిగిపోయింది అది తారస్థాయిలో వుండగా వంటింట్లోంచి శారద కేక వినబడింది" నా ప్రెజంటేషన్ సంగతేమిటి?" అని
నవ్వు ఆపుకుని హాయిగా కుర్చీలో వెనక్కివాలి అన్నాను "ఉమ్మా చేసిపట్టా"—
★